## విద్యుత్ దీపాలతో తహసీల్దార్ కార్యాలయం




యాడికి, ఏప్రిల్ 2 (అనంత ప్రభ )
అమరావతికి శాశ్వత రాజధాని హోదా చట్టబద్ధం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి పిలుపు మేరకు యాడికి తహసీల్దార్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను అందుకుంది. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు యాడికి మండల వైసిపి నాయకులు కార్యకర్తల సమావేశం



యాడికి, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
యాడికి మండలములోని వైసిపి నాయకులు, కార్యకర్తల సమావేశం నేటి శుక్రవారం సాయంత్రం 3:00 గంటలకు తాడిపత్రి పట్టణంలోని వై-యస్ఆర్‌సీపీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు యాడికి వైసిపి మండల్ కన్వీనర్ సంజీవ రాయుడు తెలిపారు. తాడిపత్రి మాజీ శాసనసభ్యులు శ్రీ కేతిరెడ్డి పెద్దారెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి యాడికి మండలం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు

## యాడికి సర్పంచ్ పందు అనురాధకు సన్మానం




యాడికి, ఏప్రిల్ 2 (అనంత ప్రభ )
యాడికి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించిన శ్రీమతి పందు అనురాధ పదవీకాలం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ పందు అనురాధను శాలువా, పూలమాలలతో సత్కరించారు. పదవీకాలమంతా పారదర్శక పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంపై అనురాధ చూపిన కృషిని అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధ మండల అధికారులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజల ఆశీస్సులతో ఐదేళ్లు



యాడికి, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
రాయలచెరువు పంచాయతీ పరిధిలోని రాయలచెరువు, కూర్మాజీపేట,రామరాజుపల్లి గ్రామాల ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచ్ తలారి అరుణ నాగేష్ గ్రామ పంచాయతీ ప్రజలకు నమస్కరించారు. తన విజయ ప్రయాణంలో తోడుగా నిలిచిన మిత్రులు, కార్యకర్తలు, నాయకులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను నాపై ఉంచిన మా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో సహకరించిన ఎమ్మార్వో,ఎంపీడీవో, ఈ ఓ ఆర్ డి, పంచాయతీ సెక్రటరీ సాయి అరుణ్ కుమార్ వారి సిబ్బందికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధితో విరాజిల్లిన రాయలచెరువు గ్రామ పంచాయతీ గత ఐదేళ్లలో మూడు గ్రామాలూ అభివృద్ధి పథంలో ముందుకు నడిచినట్లు అరుణ నాగేష్ తెలిపారు. ప్రజల నమ్మకము, వారి ఆశీస్సులే మా బలం, వారి సూచనలే అభివృద్ధికి పునాది అంటూ అరుణ నాగేష్ తెలిపారు

## శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



యాడికి, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
చైత్ర పౌర్ణమి సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానంలో పెద్దమ్మ తల్లికి విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం చందనాది తైలాభిషేకం, పంచామృతాభిషేకం, నూతన వస్త్రాల సమర్పణ ఘనంగా చేపట్టారు. రకరకాల పుష్పాలతో ఆలయాన్ని నిండుగా అలంకరించగా, కుంకుమార్చన, లలితా సహస్రనామావళి పారాయణం, భక్తి గీతాలతో భజన కార్యక్రమం, ఖడ్గమాల వంటి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం మొత్తం పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జై పెద్దమ్మ తల్లి, జై జై పెద్దమ్మ తల్లి నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

## అమరావతికి చట్టబద్ధత యాడికిలో టిడిపి, జనసేన సంబరాలు





యాడికి, ఏప్రిల్ 2 (అనంత ప్రభ )
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంతో యాడికిలో టిడిపి, జనసేన నాయకులు భారీగా సంబరాలు చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంపై ఆనందం వ్యక్తం చేసిన నేతలు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. తరువాత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద కేక్ కట్ చేసి బాణాసంచా కాలుస్తూ జై అమరావతి,జై చంద్రబాబు నాయుడు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆది, నాయకులు విశ్వనాథ్, తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్, వెలిగండ్ల ఆదినారాయణ, నరసింహ చౌదరి, గండికోట లక్ష్మణ్, కోడూరు నీలకంఠారెడ్డి, రహంతుల్లా తదితర టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


## చేనేత,పవర్ లూమ్ మగ్గాలకు ఉచిత విద్యుత్ ఒక వరం



యాడికి, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
నేతన్నల సంక్షేమం, చేనేత రంగానికి బలమైన మద్దతు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన కల్పించేందుకు యాడికి ఎంపీడీవో వీరరాజు, అనంతపురం ఏడీవో పూల శ్రీనివాసులు ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో చేనేత కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత, పవర్లూమ్ రంగాలు ఆంధ్రప్రదేశ్ గర్వించదగిన సంప్రదాయ వృత్తులని పేర్కొన్నారు. ఈ రంగాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నెలకు చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్లూమ్ మగ్గాలకు 500 యూనిట్ల వరకు పూర్తిగా ఉచిత విద్యుత్ అందించే మహోత్సాహ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2026 ఏప్రిల్ 1 నుంచి పథకం అమల్లోకి వచ్చినట్లు ఆయన వివరించారు. నేతన్నల శ్రమకు గౌరవం తెలుపుతూ వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా చేనేతకు వెలుగు, పవర్లూమ్‌కు బలం, నేతన్నల కుటుంబాలకు నిజమైన ఆర్థిక భరోసా లభించనుందని అన్నారు. ఈ సమావేశంలో బండారు రాఘవ, మామిళ్ళ నారాయణస్వామి, జాఫర్, మా-యకుంట్ల మోహన్, హాజపీరా, బండారు శ్రీనివాసులు, తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.


## అంగరంగ వైభవంగా శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్సవం

- రథోత్సవానికి జనసంద్రంగా మారిన ఆలయ ప్రాంగణం
- భక్తిశ్రద్ధల నడుమ కదిలిన సంగమేశ్వరుని రథోత్సవం
- భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు



కూడేరు, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని భక్తుల కోరికలు తీర్చే కొంగబంగారంగా వెలిసినటువంటి దక్షిణ భారతదేశంలోని ఒకటైన ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి రథోత్సవం గురువారం రోజున భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా లాగారు. ఈ రథోత్సవానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే స్వామివారి రథోత్సవానికి జిల్లా నలుమూలల నుండే కాక పొరుగు రాష్ట్రమైన కర్ణాటక రాష్ట్రం నుండి అలాగే ఉమ్మడి అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లా నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని మ్రొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల ను పురస్కరించుకొని గురువారం రోజున రథోత్సవంలో శ్రీ సంగమేశ్వర స్వామి ఆశీనులై భక్తులకు దర్శనం ఇవ్వగా తప్పెట్లు మంగళ వాయిద్యాలు నడుమ రథోత్సవం ముందుకు కదిలింది. అలాగే సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున మండల కేంద్రానికి చేరుకుగా రథోత్సవ లాగు సమయంలో ఆలయ ప్రాంగణమంతా శివ నామస్మరణతో మారుమ్రోగింది. స్వామివారి దర్శ వీక్షణ నిమిత్తం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక ఏర్పాట్లను ( విద్యుత్ తాగునీరు, నీడను, అన్నప్రసాద) కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవానికి వేలాదిమంది భక్తులు తరలివస్తారన్న సమాచారం మేరకు ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు అన్ని ఏర్పాటలను పూర్తి చేశారు. అలాగే రథోత్సవ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వారి సిబ్బందితో గట్టి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు

## గ్రామ పంచాయితీ ప్రజల యెక్క ఆశీర్వాదం ఎన్నటికీ మరువలేనిది సర్పంచ్ కుమ్మతి హనుమంత రెడ్డి



కూడేరు, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
కూడేరు మండలం ఎం.ఎం హళ్లి, పి. నారాయణపురం గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం, పిల్లల విద్య, మహిళల అభ్యున్నతి, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో సుదీర్ఘంగా గత ఐదు సంవత్సరాలు మీ అందరి ఆశీర్వాదాలతో సర్పంచ్‌గా ప్రజా సేవ చేసే భాగ్యం నాకు కలిగిందిని నా సర్పంచ్ పదవీ కాలం ముగుస్తున్న ఈ సందర్భంలో, ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎమ్మెల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, మిడ్ డే మీల్స్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు, యానిమేటర్లు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, వార్డు సభ్యులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులు, విద్యుత్ శాఖ, హౌసింగ్, పంచాయతీరాజ్, ఇంజనీర్లు, ఉపాధి హామీ సిబ్బంది, ఆరోగ్య మరియు విద్యాశాఖ అధికారులు, శ్రీ సత్యసాయి వాటర్ సప్లై సిబ్బంది, పత్రికా విలేకర్లు, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, కేజీబీవీ ఉపాధ్యాయులు, అటవీ శాఖ, అగ్నిమాపక సిబ్బంది, 108 మరియు 104 సేవలు, ప్రకృతి వ్యవసా-యం, సిరికల్చర్, లేబర్, నీటి పారుదల, ఎండోమెంట్, డ్రిప్ ఇరిగేషన్ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు... ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు కుమ్మతి హనుమంత రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
మీ అందరి సహకారం లేకుండా ఈ ప్రయాణం సాధ్యపడేది కాదని మీరు నాపై ఉంచిన నమ్మకం, చూపిన ప్రేమ నాకు ఎప్పటికీ మరువలేని ఋణం.
పదవి ముగిసినా, మీ సేవలో నేను ఎప్పటికీ ముందుండే వ్యక్తినేనని పి. నారాయణపురం కుమ్మతి హనుమంత రెడ్డి అన్నారు

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు



యాడికి, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా ముగిశాయి. రంజాన్ పండుగ సందర్భంగా వాయిదా పడిన ఇంగ్లీష్ పరీక్షను గురువారం (ఏప్రిల్ 2) నిర్వహించినట్లు ఎంఈఓ కాశప్ప తెలిపారు. పరీక్ష అనంతరం విద్యార్థులు పరస్పరం ఎలా రాశావు, బాగా రాశాను, సెలవుల్లో ఎప్పుడు కలుద్దాం అంటూ ఆనందంగా ముచ్చటించుకుంటూ ఘనంగా విడిపోవడం కనిపించింది. పరీక్షలు సజావుగా పూర్తవడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేశారు

## రూపు దాచుకున్న అమరావతి




- సంబరాలు జరుపుకున్న తెదేపా పార్లమెంట్ అధికార ప్రతినిధి
- ఉభయ సభల్లో రాజధానిగా అమరావతి బిల్లు ఆమోదం

ఆత్మకూరు, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ కు రాజధాని అమరావతిని గురువారం రోజున ఉభయ సభల్లో ప్రత్యేక చట్టం తీసుకువచ్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు తెదేపా హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి కృతజ్ఞత తెలుపుతూ ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద అధికారులు ప్రజా ప్రతినిధులు సంబరాలు జరుపుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు



కూడేరు, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారం చివరి రోజు ప్రశాంతంగా ముగిశాయి. కూడేరు మండల పరిధిలోని మొత్తం పదో తరగతి విద్యార్థి విద్యార్థినీలు 318 మంది ఉండగా 311 మంది పదవ తరగతి పబ్లిక్ రాయిగా 7 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు.

## అమరావతి రాజధానికి చట్టబద్ధత -- చారిత్రాత్మక విజయం
## మన రాజధాని అమరావతి మనందరి ఆత్మగౌరవం



శింగనమల, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
పార్లమెంట్‌లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయని తెలియజేస్తూ ఈ సువర్ణ ఘట్టాన్నికి సహకరించిన మన నాయకులు గౌరవ,,ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ శిశీగనమల గౌరవ శాసన శిబిరాలు బండారు శ్రావణ శ్రీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ శిశీగనమల మండల కేంద్రంలో అంబేద్కర్ పూలమాలవేసి టపాకులు పేలుస్తూ జాతీయ జెండాలతో జై అమరావతి జైజై అమరావతి అంటూ అంబేద్కర్ పూలమాలవేసి శిశీగనమల మండల పార్టీ అధ్యక్షులు గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి నాయి బ్రాహ్మణ డైరెక్టర్ ఆదినారాయణ వెంకటేశు సర్పంచ్ రాజు కొయ్యగుర పెద్దన్న మాజీ ఎంపిటిసి వెంకట రాముడు జడేజా శంకర్ ఎర్రి స్వామి గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు

## మామిడితోటకు నిప్పు - కాలి బూడిదైన చెట్లు భారీ నష్టం



శింగనమల, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
మండలంలోని తరిమెల గ్రామానికి చెందిన మెకానిక్ తిరుపతయ్య కు చెందిన చెట్లు బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తోటకు నిప్పు పెట్టడంతో చేతికొచ్చిన పంట అగ్గిపాలు అయిందని రైతు తిరుపతయ్య ఆవేదన వ్యక్తం చేశారు కష్టపడి పెంచుకున్న చెట్టు మామిడి పంట చేతికి వచ్చే టైంలో ఇలా కావడం చాలా బాధాకరమని ఎంతో పెట్టుబడి పెట్టి చెట్లను చూసుకున్నామని ఇలాంటి చర్యలకుపాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశా-రు

## పంచాయితీలకు ప్రత్యేక అధికారుల నియామకం



యాడికి, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో వీరరాజు ఒక ప్రకటనలో తెలిపారు. యాడికి, రాయలచెరువు, తూట్రాళ్లపల్లి గ్రామ పంచాయతీలకు ఎంపీడీవో వీరరాజు, కోనుప్పలపాడు, సి లక్షుంపల్లి కి తహసిల్దార్ కె ప్రతాప్ రెడ్డి, చందన, వేములపాడు, కమలపాడులకు డిప్యూటీ ఎంపీడీవో శశికళ, నగరూరు, గుడిపాడులకు ఎంఈఓ కాశప్ప, పి వెంగన్నపల్లి, పుప్పాలకు వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, నిట్టూరు, ఎన్ చిక్కేపల్లిలకు కే కాంతమ్మను నియమిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు